క్లుప్తంగా

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



ఆత్మకూరు : జాతీయ స్థాయి బేస్‌బాల్ జూనియర్ పోటీలకు మండలంలోని అక్కంపేటకు చెందిన బొల్లబోయిన అరుణ్‌దీప్‌యాదవ్ ఎంపికైనట్లు బేస్‌బాల్ అసోయేషన్ కార్యదర్శి బీమగాని ముఖర్జీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర జట్టు తరుపున ఈనెల 22వ తేదీ నుంచి 26 వరకు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘడ్ సంగ్రూర్‌లో జరిగే పోటీల్లో అరుణ్‌దీప్‌యాదవ్ పాల్గొననున్నట్లు తెలిపారు. అరుణ్‌దీప్‌యాదవ్‌కు డాక్టర్ వాసరి నవీన్, రాదారపు నరేష్, రోహిత్‌యాదవ్‌లు ఆర్థిక సాయం అందించి అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన మత్స్యసొసైటీ చైర్మన్



శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక మత్స్యసొసైటీ చైర్మన్ గండి రాజమౌళి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మత్స్య సొసైటీ ఉపాధ్యక్షుడు ఐరబోయిన రాజు, డైరెక్టర్లు కుక్కల తిరుపతి, పల్లెబోయిన సురేష్, ఐరబోయిన ప్రభాకర్ మత్స్య సొసైటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరినట్లు ఆయన తెలిపారు. మత్స్యసొసైటీ అభివృద్ధి కోసం తనవంతు సహకారం అందస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రైలు ప్రమాదంలో ఒకరికి గాయాలు



కమలాపూర్ : మండలంలోని భీంపల్లి శివారులోగల 16వ నంబరు రైల్వే క్రాసింగ్ సమీపంలో బుధవారం కాజీపేట నుంచి జమ్మికుంట వైపు వెళ్తున్న రైతులో నుంచి గుర్తు తెలియని ఓ యువకుడు ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడినట్లు 108 సిబ్బంది ఈఎంటీ ఉపేందర్, పైలట్ కేదారి తెలిపారు. రైల్లోంచి ఓ యువకుడు కిందపడి గాయపడటాన్ని గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించారని తెలిపారు. దీంతో తాము హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం 108 ద్వారా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆత్మకూరు : మండలంలోని అక్కంపేట ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ రవికుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నాగయ్యపల్లిలో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు అంతరాయం ఏర్పడనుందని తెలిపారు.

దామెర : నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ గుర్రం రమేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దామెర, ఊరుగొండ పరిధిలోని 11కేవీ సబ్‌స్టేషన్లతో పాటు సింగరాజుపల్లి 11కేవీ ఫీడర్‌లో విద్యుత్ సరఫరాకు గురువారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఆయన తెలిపారు.

ఎస్సైని కలిసిన నాయకులు



శాయంపేట : ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ప్రమోద్‌కుమార్‌ను బుధవారం పరకాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణికుంట్ల సదయ్య, నాయకులు జిన్నా రాజేందర్, కొమ్ముల ఆనందం, పరమేశ్వర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

ఘనంగా ఈటల జన్మదినం

కమలాపూర్ : బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ 60వ జన్మదిన వేడుకను ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. అంతకుముందు స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజూరాబాద్ నియోజకవర్గ కోకన్వీనర్ రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన నాయకుడు ఈటల రాజేందర్ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. శామీర్‌పేటలో పలువురు నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

- ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ
- పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్ల పరిశీలన
- కవాతు నిర్వహించిన పోలీసులు



కమలాపూర్ : కవాతు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ

కమలాపూర్ : శాంతిభద్రతల పరిరక్షణకు, పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా మండల ప్రజలు సహకరించాలని పోలీస్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ కోరారు. మండల కేంద్రంతోపాటు కన్నూరులో పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాలతో కలిసి ఆయన బుధవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. మే 13వ తేదీన జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు బలగాలు సేవలు అందిస్తుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్ట వ్యతిరేక, సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరభద్రరావు, సిబ్బంది వీరస్వామి, సురేందర్, రాంప్రసాద్, సర్వర్ పాషా, భాస్కర్, సురేష్, హోంగార్డు ప్రసాద్, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు షురూ

ఆత్మకూరు : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కటాక్షపూర్ సమీపంలో బుధవారం చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. వాహనదారులు పరిమితికి మించి నగదు కలిగి ఉంటే సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

పరకాల : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు మండలంలోని నాగారం, లక్ష్మీపురం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను అధికారులు బుధవారం పరిశీలించారు. ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ భాస్కర్, సీఐ రవిరాజు తెలిపారు. కోడ్ అమలులో ఉన్నందున వివిధ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.



ఆత్మకూరు : వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు



పరకాల : పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఎన్నికల నియమావళిని పాటించాలి

శాయంపేట : పార్లమెంట్ ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ పాటించాలని పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ అన్నారు. కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను మల్టీపర్పస్ సిబ్బందితో తొలగింపజేశారు. ఇటీవల ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించిన శిలాఫలాకాలను బ్లాక్ కవర్ కప్పించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుటగల సీపీఐ స్థూపానికి ప్లాస్టిక్ కవర్‌తో కప్పివేశారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలి

దామెర : రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలని తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోగల పోలింగ్ స్టేషన్లను బుధవారం ఆమె తనిఖీ చేశారు. దామెర, దుర్గంపేట, సీతారంపూర్, ఊరుగొండ, ఒగ్లాపూర్ గ్రామాల్లో బుధవారం ఆమె పర్యటించి పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి, ర్యాంపు సౌకర్యం, వేసవిని దృష్టిలో ఉంచుకొని నీడ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆమె వెంట ఎస్సై కొంక అశోక్, ఎంపీడీఓ కల్పన, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, కార్యదర్శులు నరేష్, సిరివెన్నెల, సుకన్య ఉన్నారు.



దామెర : పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

పొలాలకు సాగునీరు అందించాలి

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలో సాగుచేసిన వరిపంట చేతికందే సమయంలో నీరులేక ఎండిపోతోందని బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టును నింపి మెట్టప్రాంతానికి సాగునీరందిస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోక పోవడంతో ప్రజలు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మెట్టప్రాంతానికి సాగునీరందించాలని కోరారు. పంటలన్నీ ఎండిపోయాక సాగునీరందిస్తారా, గౌరవెల్లి, దేవాదుల ప్రాజెక్టుల నీరు అందించేందుకు కాల్వను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇప్పటికే పలుచోట్ల వరి చేన్లు ఎండిపోతుండడంతో రైతులు సాగుచేసిన పొలాల్లో పశువులను మేపుతున్నారని అన్నారు. పెట్టుబడి పెట్టి నష్టపోయామని పలువురు రైతులు కన్నీరు పెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు సాగునీరందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పంటలు ఎండిపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మండల ఇన్‌చార్జ్ సందీప్, నాయకులు కొమురయ్య, సదానందం, శ్రీనివాస్, సంపత్, ప్రసాద్, పాల్గొన్నారు.

'కుడా' చైర్మన్‌కు శుభాకాంక్షలు



నయీంనగర్: కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ టికెట్ ఆశిస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అరూరి సాంబయ్య, నందిపాక భాస్కర్, కిరణ్, వల్లల జగన్‌గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం



స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక శ్రీవేద పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా డీఈఓగా ఐలి సాయి, ఎంఈఓగా కొండ అక్షయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడిగా చందా హర్షిత్‌కుమార్, 20మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం విజయ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి అని, గౌరవమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, సల్మా, కీర్తిరెడ్డి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆటో డ్రైవర్‌కు నివాళి



వరంగల్ చౌరస్తా: మేడారం జాతర తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై మృతి చెందిన వరంగల్ ఎల్‌బీనగర్‌కు చెందిన దేవయ్య మృతదేహాన్ని బల్దియా జేఏసీ, ఔట్ సోర్సింగ్ నాయకులు బుధవారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బల్దియా ద్వారా రూ.1.50లక్షలు, ములుగు కలెక్టర్ రూ.లక్ష, బల్దియా సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ రూ.50 వేలను వ్యక్తిగతంగా అందజేశారు. మృతుడి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో టీఎంఆర్‌పీఎస్, సీఐటీయూ నాయకులు బొట్ల భిక్షపతి మాదిగ, టి.ఉప్పలయ్య, బొట్ల రమేష్, ధర్మరాజ్, రాజారపు భాస్కర్, బరుపట్ల మహేష్ పాల్గొన్నారు.

పోషణలోపం లేకుండా చూడాలి

ఐనవోలు : చిన్నారులకు పోషణ లోపం ఏర్పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ ప్రణీత అన్నారు. మండలంలోని ఉడుతగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చుంచుకాల లింగారావు, రాధిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, టీచర్లు

చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి చేయూత

హన్మకొండ చౌరస్తా: నాలుగు దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు మృతి చెందగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ పాఠశాలలో 1986 –87లో పదవ తరగతి చదువుకున్న రాజు.. ఏడాది క్రితం మృతి చెందాడు. మరణించిన సమయంలోనూ ఆర్థిక సాయం చేసిన పలువురు మిత్రులు.. స్నేహితుడి తల్లి అనారోగ్యంతో, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని కొత్తూరులోని ఆమె ఇంటికి వెళ్లి రూ.25 వేలను అందించారు. కేదారి, వెంకట్‌రెడ్డి, భాస్కర్, అశోక్, శ్రీనివాస్ ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న హరికృష్ణ

కమలాపూర్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ అన్నారు. వాహదారుడు అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. మండలం కేంద్రంలో ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లకు బుధవారం ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని అన్నారు. అతివేగం, అజాగ్రత్తగా నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లోని రోడ్లపై కేజీవీల్స్‌తో టాక్టర్లు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కేజీవీల్స్‌తో రోడ్డు గుంతలమయంగా మారుతుందని, తద్వార ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు అన్ని పత్రాలను వెంటే ఉంచుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుకు ప్రజా పోరాటాలు

వరంగల్ చౌరస్తా : ఎన్నికల హామీలుకు ప్రజా పోరాటాలే మార్గమని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జికి సమీపంలోని ఓంకార్ భవన్‌లో పార్టీ నగర కమిటీ సమావేశం నలివెల రవి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఓట్లు, సీట్లు, అధికారం దక్కించుకోవడానికి అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కాక ఆచరణలో పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని మతం పేరుతో మూఢత్వం నింపి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలిచి ఎంసీపీఐ (యూ), బీఎల్ఎఫ్ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నగర కార్యదర్శి జగదీశ్వర్, నాయకులు నర్ర ప్రతాప్, మాలి ప్రభాకర్, ఐతం నాగేష్, అప్పనపురి నరసయ్య, ఎగ్గని మల్లికార్జున్, రాయినేని ఐలయ్య, జటబోయిన నరసయ్య, రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకుంటాం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్

కమలాపూర్ : చేనేత కార్మికులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, నిల్వ ఉన్న చేనేత వస్త్రాల కొనుగోలుకై చేనేత, జౌళి శాఖ మంత్రితో మాట్లాడతానని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం సభ్యులతో బుధవారం ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులు తయారు చేసిన చెద్దర్లు, లుంగీలు, టవల్స్, బెడ్ షీట్స్ వివిధ రకాల వస్త్రాలను టెస్కో కొనుగోలు చేయకపోవడంతో మూడు నెలలుగా సుమారు రూ.కోటి విలువగల చేనేత వస్త్రాలు గోదాంలో నిల్వా ఉన్నాయని కార్మికులు తెలిపారు. ఆ సంఘంలో పనిచేస్తున్న సుమారు 250 మంది కార్మికులను రోజు వారి కూలీ ఇవ్వలేకపోతున్నామని అన్నారు. కార్మికుల కష్టాలను సంఘ సభ్యులు ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రణవ్‌ను సంఘ గోదాంకు తీసుకెళ్లి నిల్వ ఉన్న వస్త్రాలను చూపించారు. ఇందుకు స్పందించిన ప్రణవ్ మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సమస్యలపై చేనేత, జౌళి శాఖ మంత్రితో మాట్లాడి వీలైనంత త్వరగా చేనేత వస్త్రాలు కొనుగోలు చేసేలా, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత సహకార సంఘం మేనేజర్ సామల దామోదర్, సభ్యులు తౌటం రవీందర్, తాటిపాముల రాములు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న వొడితల ప్రణవ్

బొడ్రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ప్రణవ్

మండలంలోని గుంటూరుపల్లి (దేశరాజ్‌పల్లి) గ్రామంలో బొడ్రాయి విగ్రహ, శ్రీ ఆంజనేయ స్వామి, భూలక్ష్మీ- మహాలక్ష్మీ విగ్రహ ప్రతిష్ఠాపన ప్రారంభోత్సం బుధవారం వైభవంగా జరిగింది. మహోత్సవాలకు కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాల ఖర్చు నిమిత్తం రూ.25 వేల విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని సమస్యలను గ్రామస్తులు ప్రణవ్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీను, అరవింద్, సుబ్బారావు, సుధాకర్, నాయకులు చరణ్‌పటేల్, రవీందర్, ఐలయ్య, వంశీ, రవీందర్, భిక్షపతి, మహేందర్, రాంబాబు, నరేష్, రాజేష్, శ్రావణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఇన్‌స్పెక్టర్



నగదు, జ్ఞాపిక అందజేస్తున్న హరికృష్ణ

కమలాపూర్ : క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, విశ్వభారతి హైస్కూల్ కరస్పాండెంట్ ఇంజపురి మధుబాబు అన్నారు. ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ విజేతగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట జట్టు నిలిచింది. మండల కేంద్రంలో పది రోజులుగా క్రికెట్ టోర్నీ నిర్వహించారు. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కమలాపూర్ జట్టుపై జమ్మికుంట జట్టు గెలుపొంది కేపీఎల్ విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన జమ్మికుంట జట్టుకు రూ.20,116 నగదుతో పాటు షీల్డ్, రన్నరప్‌గా నిలిచిన కమలాపూర్ జట్టుకు రూ.10,116 నగదుతో పాటు షీల్డ్‌ను స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, విశ్వభారతి హైస్కూల్ కరస్పాండెంట్ ఇంజపురి మధుబాబు అందించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి ఐపీఎల్ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, సీనియర్ క్రీడాకారుడు దేవేందర్‌గౌడ్, నిర్వాహకులు నిరంజన్, వీరేశలింగం, హరీష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలి

దామెర : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడారు. బీజేపీ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు. పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని అన్నారు. త్వరలో పార్టీలో ఖాళీగాఉన్న పదవులు భర్తీ చేస్తామని, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని అన్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి ప్రధాని నరేంద్రమోదీకి కానుకగా ఇవ్వాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాంరెడ్డి, మండల అధ్యక్షుడు నాగరాజు, నియోజకవర్గ కోకన్వీనర్ రతన్‌కుమార్, ప్రధానకార్యదర్శి రాజ్‌కుమార్, నాయకులు సతీష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌చందర్ రెడ్డి

పక్షులు, జంతువులను కాపాడుకోవాలి

ధర్మసాగర్ : పక్షులను, జంతువులను కాపాడుకోవాలని మల్లక్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరి అన్నారు. మండలంలోని మల్లక్‌పల్లి పాఠశాలలో బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ కాలుష్యం పెరిగిపోతుందని, ప్రకృతిలో భాగమైన పక్షులను, జంతువులను విచక్షణరహితంగా చంపేస్తున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రకృతిని నాశనం చేస్తున్నారని, టెలికాం విప్లవంలో భాగంగా విపరీతమైన టవర్లు ఏర్పాటు చేయడం మూలంగా రేడియేషన్ పెరిగి వివిధ రకాల పక్షులు చనిపోతున్నాయని అన్నారు. పక్షులను, జంతువులను కాపాడుకోవడం పర్యావరణంలో భాగం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంచంద్రం, సోమశేఖర్, రజిత, రాజ్ మహ్మద్, వినయ్‌కుమార్, నవీన్‌కుమార్, ప్రేమ్ రెడ్డి, కృపాసాగర్, భిక్షపతి, స్వరూపరాణి, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్ఎం నాగేశ్వరి

ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు

ఎల్కతుర్తి : మండలంలోని గోపాల్‌పూర్, చింతలపల్లి గ్రామాల్లో పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం), వికాస తరంగిణి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 400 పశువులకు గర్భకోశ, గాలికుంటు, చూడి, సంబధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రైతులు తమ పశువులను కాపాడుకోవాని, ఏదైన సమస్య వచ్చినప్పుడు పశువైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు శ్రీనివాస్, వికాస తరంగిణి సభ్యులు సుభాష్‌రెడ్డి, పశువైద్య కళాశాల అధ్యాపక బృదం సభ్యులు ఉషారాణి, సురేష్, విజయలక్ష్మీ, ఆనంద్, అమృత్, సంపత్, వంశీకృష్ణ, శ్రీను, రమ్య, విజయభాస్కర్, రాజశ్రీ, అనూష, ప్రీతి, రమేష్, తేజ, పశువైద్యాధికారులు డాక్టర్ దీపికరాజేష్, సిబ్బంది వనజారాణి, వేణుగోపాల్, కనుకయ్య, ఉమా, విద్యార్థులు పాల్గొన్నారు.



గోపాల్‌పూర్ గ్రామంలో పశువులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు